క్లుప్తంగా

బ్యాంక్ అభివృద్ధికి సహకరించాలి..



ఖాతాదారులకు అవగాహన కల్పిస్తున్న మేనేజర్ శంకరరావు

నెల్లిమర్ల: గ్రామీణ వికాస్‌బ్యాంక్‌లో డిపాజిట్లు పెంచి అభివృద్ధికి సహకరించాలని ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్ ఆర్. శంకరరావు అన్నారు. జరజాపుపేట బ్రాంచ్‌లో డిపాజిట్లు పెంచడంపై బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఖాతాదారులకు త్వరితగతిన రుణాలు మంజూరు చేస్తున్నామని చెప్పారు. సురక్ష బీమా యోజన పథకం, బీమా సౌకర్యం కూడా కల్పిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ డి. విక్రమ్, క్యాషియర్ ఎం. సతీష్‌కుమార్, పలువురు ఖాతాదారులు పాల్గొన్నారు.

పాడి పశువుల పెంపకంతో ఆదాయం



పశువులకు అవసరమైన మినరల్ మిక్చర్‌ను అందిస్తున్న కళాశాల డీన్ మోహన్‌కుమార్

డెంకాడ: పాడి పశువుల పెంపకంతో రోజూ ఆదాయం వస్తుందని చింతలవలస ఎంవీజీఆర్ ఇంజినీరింగ్ కళాశాల డీన్ ఎస్.మోహన్‌కుమార్ అన్నారు. డాక్టర్ పీవీ రాజు శతజయంతి ఉత్సవాల్లో భాగంగా విజయనగరం మండలంలోని ద్వారపూడిలో ఎంవీజీఆర్ ఇంజినీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ విద్యార్థుల ఆధ్వర్యంలో బుధవారం ఉచితం పశువైద్య శిబిరం నిర్వహించారు. పశు వైద్యాధికారి భార్గవ్ పశువులకు వైద్యసేవలు అందించారు. అనంతరం ఉన్నత పాఠశాల విద్యార్థులకు పెయింటింగ్, క్రీడల్లో పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పీఓ ఎన్.షణ్ముఖరావు, ఎఫ్‌వైఎఫ్‌పీ కన్వీనర్ కేఎస్ఎన్ రాజు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.


పంటకోత ప్రయోగాల పరిశీలన



పంటదిగుబడిని పరిశీలిస్తున్న జేసీ మయూర్ అశోక్

జామి: మండలంలోని జాగరం గ్రామంలో రంభ తిరుపతినాయుడు పొలంలో బుధవారం చేపట్టిన వరి పంట కోత ప్రయోగాన్ని జేసీ మయూర్ అశోక్, జిల్లా వ్యవసాయ అధికారి వి.టి.రామారావుతో కలిసి పరిశీలించారు. ఎకరానికి 30 క్వింటాళ్ల ధాన్యం దిగుబడి వస్తుందని అధికారులు అంచనాకట్టారు. మండలంలో మిగతా గ్రామాల్లో పంట కోత ప్రయో గాలు, దిగుబడులపై వ్యవసాయశాఖ సిబ్బందిని జేసీ ఆరా తీశారు. ఏడీఏ ఎల్.విజయ, తహసీల్దార్ జి.హేమంత్‌కుమార్, ఏఓ కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.


విజినిగిరిలో ఆయుర్వేద వైద్యశిబిరం



శిబిరంలో సేవలందిస్తున్న వైద్యుడు మోహనరావు

జామి: విజినిగిరి గ్రామంలోని యోగా కేంద్రంలో ఐఐటీ చెన్నై వారి సహకారంతో బుధవారం ఉచిత ఆయుర్వేద వైద్యశిబిరం నిర్వహించారు. కొట్టాం పీహెచ్‌సీ ఆయుష్ వైద్యాధికారి జి.వి.మోహనరావు 70 మందికి వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. స్థానిక సర్పంచ్ కిలారి సూర్యారావు, యోగా మాస్టర్ కొవ్వాడ శ్రీనివాసరావు, హెల్పింగ్ హ్యాండ్స్ స్వచ్ఛంద సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

యూటీఎఫ్ నూతన కార్యవర్గం ఎన్నిక



కొత్తవలస యూటీఎఫ్ నూతన కార్యవర్గం

కొత్తవలస: యూటీఎఫ్ మండల శాఖ నూతన కార్యవర్గాన్ని స్థానిక ఉన్నత పాఠశాల ఆవరణలో బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆసంఘం మండల గౌరవ అధ్యక్షుడిగా ఎస్.ఎస్.ప్రసాద్, అధ్యక్షుడిగా సీహెచ్. నిర్మలాదేవి, ప్రధాన కార్యదర్శిగా జి. విజయగౌరి, కార్యదర్శులుగా ఎస్.నాయుడుబాబు, సీహెచ్.శ్రీనివాసరావు, టి.సూర్యప్రకాష్, వి.ఎ.ప్రసాద్, వై.పద్మావతి, ఏ.జె. రామారావు, కోశాధికారిగా సీహెచ్.రవికుమార్, ఉపాధ్యక్షులుగా పి.కనకరత్నం, వి.సురేష్‌కుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులుగా వి.మురళీధర్, సీహెచ్.విజయబావన్న, పి.వెంకటరావు, ఎస్.వాసు, పి.రమేష్‌ను సభ్యులు ఎన్నుకున్నారు. అనంతరం నూతన కార్యవర్గంతో జిల్లా కార్యవర్గ సభ్యులు ప్రమాణస్వీకారం చేయించారు.

పాలన చూసి మద్దతివ్వండి...



నెల్లిమర్ల: కొప్పెర్లలో జెండా ఎగరవేస్తున్న ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు, అంధవరపు సూరిబాబు, తదితరులు



విజయనగరం: 21వ డివిజన్‌లో సంక్షేమ పథకాల డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు ఆశపు వేణు, కనకల నాగవల్లి, తదితరులు



భోగాపురం: రాజాపులోవ సచివాలయంలో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఉప్పాడ సూర్యనారాయణరెడ్డి, తదితరులు



డెంకాడ: అక్కివరంలో వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరిస్తున్న ఎంపీపీ వాసుదేవరావు,వైస్ ఎంపీపీ తమ్మునాయుడు తదితరులు



విజయనగరం రూరల్: కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంపీపీ అప్పలనాయుడు

అవినీతికి తావులేకుండా రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డిని మరోసారి గెలిపించుకోవాల్సిన అవసరం అందరిపై ఉందని పలువురు అభిప్రాయపడ్డారు. ప్రభుత్వ పాలనను ప్రజల ముంగిటకు తీసుకు రావడంతో పాటు సంక్షేమ ఫలాలను అందిరికీ అందజేస్తున్న ఘనత జగనన్నకే దక్కుతుందన్నారు. రాష్ట్రానికి జగన్ మోహన్‌రెడ్డి నాయకత్వం ఎందుకు అవసరమో ప్రజలకు వివరించేందుకు విజయనగరం, నెల్లిమర్ల నియోజకవర్గాల్లో బుధవారం 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పాలనను వివరించారు. జగనన్న నాయకత్వంలో రాష్ట్రం ఎలా అభివృద్ధి చెందిందో వివరిస్తూ, రానున్న ఎన్నికల్లో మద్దతు తెలియజేసి సంక్షేమ పాలన కొనసాగేలా సహకరించాలని కోరారు.

– విజయనగరం/నెల్లిమర్ల నెట్‌వర్క్

గోకపేట పాఠశాలకు మహర్దశ

- రౌండ్ టేబుల్ సంస్థ సహకారంతో రూ.32 లక్షలతో భవన నిర్మాణం
- నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి ప్రారంభించిన డిప్యూటీ స్పీకర్ కోలగట్ల



గోకపేట పాఠశాల భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి

విజయనగరం: నగరంలోని గోకపేట ప్రభుత్వ పాఠశాలకు మహర్దశ పట్టనుంది. శిథిలావస్థకు చేరిన పాఠశాల భవనం స్థానంలో నూతన భవనం నిర్మించనున్నారు. నగరంలోని 38వ డివిజన్ గోకపేటలో రౌండ్ టేబుల్ ఆధ్వర్యంలో నిర్మించనున్న పాఠశాల భవన నిర్మాణానికి డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి బుధవారం శంకుస్థాపన చేశారు. ముందుగా రౌండ్ టేబుల్ ప్రతినిధులు భూమి పూజ చేసి అనంతరం సర్వదేవతారాధన చేపట్టారు. ఈ సందర్భంగా స్థానిక కార్పొరేటర్ సంధ్యారాణి మాట్లాడుతూ, తమ డివిజన్ పరిధిలో గోకపేటలో శిథిలావస్థకు చేరిన పాఠశాల పరిస్థితిని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి దృష్టికి తీసుకువెళ్లేమన్నారు. దీంతో ఆయన స్పందించి రౌండ్ టేబుల్ ప్రతినిధులతో సంప్రదింపులు జరిపారన్నారు. యువజన నాయకుడు ఈశ్వర్ కౌశిక్ ప్రోత్సాహంతో రౌండ్ టేబుల్ సంస్థ ప్రతినిధులు పాఠశాల భవన నిర్మాణానికి ముందుకు వచ్చారన్నారు. రూ. 32 లక్షలతో పాఠశాల భవనాన్ని నిర్మిస్తున్నట్లు తెలిపారు. గతంలో అయ్యన్నపేట, కాటవీధి ప్రాంతాలలో రెండు పాఠశాలల భవనాలను రౌండ్ టేబుల్ ప్రతినిధులు నిర్మించారన్నారు. రౌండ్ టేబుల్ చైర్మన్ దినేష్ మాట్లాడుతూ, పేద విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించడమే ధ్యేయంగా తమ సంస్థ దేశవ్యాప్తంగా సేవలు అందిస్తోందన్నారు. కార్యక్రమంలో మేయర్ వెంపడాపు విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి, కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు ఈశ్వర్ కౌశిక్, జోనల్ ఇన్‌చార్జ్ డాక్టర్ వీఎస్ ప్రసాద్, మండల విద్యాశాఖాధికారి రాజు, వైఎస్సార్‌సీపీ నాయకుడు నారాయణప్పుడు, రౌండ్ టేబుల్ సంస్థ ప్రతినిధులు రాఖీ, సూర్య తేజోమూర్తి, నీలేష్ జైన్, అవినాష్, తదితరులు పాల్గొన్నారు.

థర్డ్ పార్టీ విధానాన్ని రద్దు చేయాలి



మహాధర్నా వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న యూనియన్ ప్రతినిధులు

విజయనగరం ఫూల్‌బాగ్: ఆర్టీసీలో థర్డ్ పార్టీ విధానాన్ని రద్దు చేయాలని ఏపీఎస్ ఆర్టీసీ కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్, హైర్‌బస్ డైవర్స్ యూనియన్ రాష్ట్ర కన్వీనర్ వి. తులసీరామ్ డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక జిల్లా పరిషత్ కార్యాలయంలో యూనియన్ జిల్లా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఔట్‌సోర్సింగ్ కార్మికులు, సిబ్బందికి సంస్థ ద్వారా జీతాలు చెల్లించాలన్నారు. హైర్‌బస్ డైవర్లకు టెండర్ ప్రకారం ఈఎస్ఐ, పీఎఫ్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఆర్టీసీలో ఖాళీలను హైర్‌బస్ డ్రైవర్లు, ఔట్‌సోర్సింగ్ కార్మికులతో భర్తీ చేయాలని కోరారు. సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఈ నెల 27, 28 తేదీల్లో విజయవాడలోని జింఖానా స్టేడియంలో మహాధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్మికులందరూ తప్పకుండా పాల్గొనాలని కోరారు. అనంతరం మహాధర్నాకు సంబంధించిన వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా కన్వీనర్ ఎ. జగన్‌మోహనరావు, తదితరులు పాల్గొన్నారు.

నివాళులు..

నెల్లిమర్ల: నెల్లిమర్ల నగర పంచాయతీ పరిధి జరజాపుపేటకు చెందిన రాష్ట్ర నాగవంశం కార్పొరేషన్ డైరెక్టర్ మద్దిల వాసు తండ్రి మద్దిల ముత్యాలనాయుడు (గార్నాయుడు) బుధవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు గ్రామానికి చేరుకుని గార్నాయుడు భౌతికకాయానికి నివాళులర్పించారు. ఆయన వెంట ఎమ్మెల్యే తనయుడు బడ్డుకొండ ప్రదీప్‌నాయుడు, జెడ్పీటీసీ సభ్యుడు గదల సన్యాసినాయుడు, నగర పంచాయతీ వైస్ చైర్మన్ సముద్రపు రామారావు, పలువురు నాయకులున్నారు.

సివిల్ సప్లైస్ గోదాం తనిఖీ

సీతంపేట: ఐటీడీఏ సమీపంలో ఉన్న సివిల్‌సప్లైస్ గోదాంను విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐ సతీష్‌కుమార్, అధికారులు బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా బియ్యం, కంది పప్పు, తదితర నిల్వలతో పాటు రికార్డులు పరిశీలించారు. కార్యక్రమంలో గోదాం డీటీ రమేష్, సిబ్బంది కన్నబాబు, తదితరులు పాల్గొన్నారు.

పీహెచ్‌సీ సందర్శన

వేపాడ: స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని (పీహెచ్‌సీ) జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్.భాస్కరరావు బుధవారం సందర్శించారు. ఓపీ నమోదుతో పాటు రికార్డులు, ఆస్పత్రి గదులను పరిశీలించారు. అనంతరం సిబ్బందితో సమావేశమయ్యారు. గర్భిణుల వివరాలను ఆర్‌సీహెచ్ పోర్టల్ లో నమోదు చేయాలని, ఆస్పత్రిలో ప్రసవాల సంఖ్య పెంచాలని సూచించారు. ఆయన వెంట వైద్యాధికారులు రాజు, ధరణి, సీహెచ్‌ఓ ఆంజనేయులు ఉన్నారు.

ఎండీయూ వాహనాలపై ప్రధాని ఫొటో

- బీజేపీ యువమోర్చా అధ్యక్షుడు నవీన్ డిమాండ్



వినతిపత్రం అందుకుంటున్న డీఆర్వో అనిత

విజయనగరం అర్బన్: కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ఉచిత బియ్యం పంపిణీకి సంబంధించిన వాహనాలపై ప్రధానిమంత్రి నరేంద్ర మోదీ ఫొటోలు ఉంచాలని బీజేపీ యువమోర్చా అధ్యక్షుడు నవీన్ డిమాండ్ చేశారు. యువమోర్చా రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు డీఆర్ఓ ఎస్‌డీ అనిత, పౌరసరఫరాల జిల్లా అధికారి మధుసూదనరావులను బుధవారం కలిసి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు మన్నెం శ్యామ్‌కుమార్, శివప్రసాదరెడ్డి, పల్లె రాంబాబు, ఇమంది సుధీర్, గిరిజాల మురళీకృష్ణ, బూర్లె శ్రీధర్, కంది సీతారాం, గండికోట శాంతి, గిరిబాబు, మజ్జి రమేష్, దుర్గాప్రసాద్, రమేష్‌యాదవ్, వెంకిబాబు, తదితరులు పాల్గొన్నారు.

క్రిస్టియన్ల సమస్యలు పరిష్కరించాలి



మాట్లాడుతున్న మైనారిటీ ప్రైమ్ మినిస్టర్ 15 సూత్రాల కమిటీ సభ్యుడు ప్రేమానందం, తదితరులు

విజయనగరం టౌన్: క్రైస్తవులకు రావాల్సిన రాయితీలను అందజేయడంతో పాటు సమస్యలను పరిష్కరించాలని మైనారిటీ ప్రైమ్ మినిస్టర్ 15 సూత్రాల కమిటీ జిల్లా సభ్యుడు డాక్టర్ పి.ప్రేమానందం డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం కలెక్టరేట్ వద్ద ఆయన మాట్లాడుతూ, క్రిస్టియన్‌లకు ఒక శాతంగా ఉన్న రిజర్వేషన్‌ను ఐదు శాతానికి పెంచాలన్నారు. చాలామది ఎస్సీ కులస్తులు బీసీ –సి క్రిస్టియన్ సర్టిఫికెట్ లేకుండా రాజకీయ పలుకబడితో పదవులు సంపాదించుకుంటున్నారన్నారు. దీంతో క్రైస్తవులైన బీసీ – సీలకు అన్యాయం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించి క్రైస్తవుల సమస్యలు పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో బిషప్ ఎం.పాల్సన్, రెవరెండ్ డి.ఎలీషా, కె.విజయ, థామస్ పాల్, బి.ఆనంద్, ఎస్.జాన్, రాజు, జాషువా, జయవంతబాబు, జోనాథన్, తదితరులు పాల్గొన్నారు.

మెగా వైద్యశిబిరం



వైద్యశిబిరాన్ని ప్రారంభిస్తున్న నాయకులు

చీపురుపల్లి(గరివిడి): సత్యసాయిబాబా జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని గరివిడి పట్టణంలోని రామేశ్వరికాలనీలో సత్యసాయి భజన మండలి ఆధ్వర్యంలో దాస్ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో మెగా నేత్ర, జనరల్ వైద్య శిబిరం బుధవారం నిర్వహించారు. సత్యసాయి మందిరం వద్ద ఏర్పాటు చేసిన ఈవైద్య శిబిరాలను గరివిడి మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు కొణిశ కృష్ణం నాయుడు ప్రారంభించారు. శిబిరంలో 150 మందికి కంటి పరీక్షలు నిర్వహించి 40 మందిని శస్త్రచికిత్సలకు ఎంపిక చేశారు. అలాగే 200 మందికి బీపీ, రక్త, ఇతర వైద్యపరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. సత్యసాయి మందిరం కన్వీనర్ బి.రాము, ట్రస్టు సభ్యులు వాండ్రంగి వెంకటేష్, శంకరరావు, గణపతిరావు, వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి వలిరెడ్డి శ్రీనివాసనాయుడు, సర్పంచ్ పి.ప్రమీలకుమార్, ఉపసర్పంచ్ బమ్మిడి కార్తీక్, నాయకులు వలిరెడ్డి లక్ష్మణ, ప్రభాత్ పాల్గొన్నారు.

అభివృద్ధి సారథి కోలగట్ల...

- మేయర్ వెంపడాపు విజయలక్ష్మి
- 30వ డివిజన్‌లో కోలగట్లతో కలిసి సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన



సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి

విజయనగరం: డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి నియోజకవర్గ అభివృద్ధి రథసారథని విజయనగరం కార్పొరేషన్ మేయర్ వెంపడాపు విజయలక్ష్మి అన్నారు. నగరంలోని 30వ డివిజన్ ధర్మపురి ప్రాంతంలో నిర్మించనున్న సీసీ రహదారులకు కోలగట్లతో కలసి ఆమె బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కోలగట్ల స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వీధి దీపాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం మేయర్ విజయలక్ష్మి మాట్లాడుతూ, ధర్మపురిలో ఆరు లక్షల రూపాయలతో సీసీ రహదారుల ఏర్పాటుకు డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి శ్రీకారం చుట్టడం ఆనందంగా ఉందన్నారు. అన్ని ప్రాంతాలలో అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడమే ధ్యేయంగా ఆయన కృషి చేస్తున్నారని కొనియాడారు. కార్పొరేటర్ పతివాడ గణపతిరావు మాట్లాడుతూ తమ డివిజన్ అభివృద్ధి దిశగా అడుగులు వేయడానికి డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి కారణమన్నారు. తాగునీటి సమస్యకు పరిష్కారం చూపి వాటర్ ట్యాంక్ నిర్మాణానికి కృషి చేశారన్నారు. కార్యక్రమంలో జోనల్ ఇన్‌చార్జ్ మారం బాలబ్రహ్మారెడ్డి, పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వీరబ్రహ్మేంద్రస్వామి విగ్రహం ఆవిష్కరణ రేపు

విజయనగరం: జిల్లా కేంద్రంలోని కార్పొరేషన్ కార్యాలయం జంక్షన్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన జగద్గురు వీరబ్రహ్మేంద్రస్వామి పంచలోహ (కాంస్య) విగ్రహాన్ని శుక్రవారం ఆవిష్కరించనున్నట్లు విశ్వబ్రాహ్మణ సంక్షేమ సంఘ ప్రతినిధులు తెలిపారు. ఈ మేరకు విగ్రహ ప్రారంభోత్సవ ఏర్పాట్లను బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా 4వ డివిజన్ కార్పొరేటర్ మారోజు శ్రీనివాసరావు మాట్లాడుతూ.. కాలజ్ఞానాన్ని రచించి, భూత భవిష్యత్ కాలాలను అప్రమత్తం చేస్తున్న వీరబ్రహ్మేంద్ర స్వామి విగ్రహాన్ని నగరంలో ఏర్పాటు చేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. నగరాన్ని అభివద్ది చేస్తున్న డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి ప్రత్యేక చొరవతో బ్రహ్మంగారి విగ్రహాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి చేతుల మీదుగా విగ్రహాన్ని ఆవిష్కరించనున్నట్లు చెప్పారు. విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ జనా ప్రసాద్ మాట్లాడుతూ, తమ సామాజికవర్గానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేసిందన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు బొద్దూరు లక్ష్మణరావు, విశ్వబ్రాహ్మణ సంక్షేమ సంఘ ప్రతినిధులు వరాహాచారి, లక్కోజు అప్పలరాజు, బంగారు దేవుడు, వేముల రాంప్రసాద్, కొండపల్లి అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

27 నుంచి కులగణన ప్రారంభం



సమావేశంలో మాట్లాడుతున్న అసిస్టెంట్ కమిషనర్ ప్రసాదరావు

- అసిస్టెంట్ కమిషనర్ పీవీడీ ప్రసాదరావు

విజయనగరం: కార్పొరేషన్ పరిధిలో ఈ నెల 27 నుంచి ప్రారంభంకానున్న కులగణన ప్రక్రియకు ప్రతిఒక్కరూ సహకరించాలని అసిస్టెంట్ కమిషనర్ పీవీడీ ప్రసాదరావు కోరారు. ఈ మేరకు ఆనందగజపతి ఆడిటోరియంలో వలంటీర్లు, కార్యదర్శులకు కులగణనలో పాటించాల్సిన విధి, విధానాలపై బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఉదయం, మధ్యాహ్నం రెండు విడతల్లో 61 సచివాలయాలకు సంబంధించిన కార్యదర్శులు, వలంటీర్లకు వేర్వేరుగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ఈ నెల 27వ తేదీ నుంచి కుల గణన ప్రక్రియ నిర్వహిస్తోందన్నారు. ప్రతి ఇంటికీ వెళ్లి ప్రజలు తెలియజేసిన సమాచారాన్ని తెలుసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో టీపీఆర్‌ఓ సింహాచలం, తదితరులు పాల్గొన్నారు.

కెనరా బ్యాంక్ బ్రాంచ్ ప్రారంభం



ఖాతాదారులకు పాస్‌బుక్‌లు అందజేస్తున్న కెనరా బ్యాంక్ ఏజీఎం నరసింగరావు

భోగాపురం: మండల కేంద్రంలో కొత్తగా ఏర్పాటు చేసిన కెనరా బ్యాంక్ బ్రాంచ్‌ను ఏజీఎంలు జీవీ నరసింహారావు, ఎల్ఎం జేయస్వీ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఉత్తరాంధ్రలో ఎక్కువ బ్రాంచ్‌లను వృద్ధిలోకి తీసుకురావాలనే ఉద్దేశంతో భోగాపురంలో కొత్త బ్రాంచ్ ఏర్పాటు చేశామని చెప్పారు. అతితక్కువ వడ్డీపై హౌస్, వాహన, బంగారు, పంట రుణాలు ఇవ్వనున్నట్లు చెప్పారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలు ప్రజలకు చేరవేయడంలో కెనరా బ్యాంక్ ముందంజలో ఉందన్నారు. దేశ వ్యాప్తంగా ఉన్న బ్రాంచ్‌ల్లో రూ.21 లక్షల కోట్లు, ఏపీలో ఉన్న 600 బ్రాంచ్‌ల్లో రూ.లక్ష కోట్ల వరకు టర్నోవర్ జరుగుతోందన్నారు. త్వరలోనే ఉత్తరాంధ్రలో కూడా రూ.4 వేల కోట్ల వరకు టర్నోవర్ పెంచుతామని తెలిపారు. అనంతరం ఖాతాదారులకు పాస్‌బుక్‌లు అందజేశారు. కార్యక్రమంలో బ్యాంక్‌మేనేజర్ జె. వెంకటరమణమూర్తి, సిబ్బంది పాల్గొన్నారు.

మాట తప్పని నాయకుడు జగన్ మోహన్‌రెడ్డి

- ఎంపీపీ మామిడి అప్పలనాయుడు



లబ్ధిదారులతో మాట్లాడుతున్న ఎంపీపీ అప్పలనాయుడు

విజయనగరం రూరల్: ప్రజలకు ఇచ్చిన మాట, హామీలను నూటికి నూరు శాతం అమలు చేసిన నాయకుడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహహన్‌రెడ్డి అని విజయనగరం ఎంపీపీ మామిడి అప్పలనాయుడు అన్నారు. మండలంలోని బియ్యాలపేటలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ, తదితరులు ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలను వివరించారు. వైఎస్సార్‌సీపీ హయాంలో ఒక్కో ఇంటికి కలిగిన లబ్ధిని వివరించడంతో పాటు ముఖ్యమంత్రి సందేశంతో కూడిన బుక్‌లెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ.. సిఫార్సులు, అవినీతికి తావు లేకుండా సంక్షేమ పాలన సాగిస్తున్న ఘనత జగనన్నకే దక్కుతుందని చెప్పారు. సంక్షేమ పాలన కొనసాగాలంటే రానున్న ఎన్నికల్లో జగన్ మోహన్ రెడ్డిని మరోసారి గెలిపించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఈఓపీఆర్డీ డి.తిరుపతి నాయుడు, ఎంపీటీసీ సభ్యురాలు నడిమింటి తులసి, గొల్లలపేట ఎంపీటీసీ సభ్యుడు రమణ, వైఎస్సార్‌సీపీ నాయకుడు సత్తిరాజు, మండల స్థాయి అధికారులు, వైఎస్సార్‌సీపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.